క్లుప్తంగా

గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో గంగమ్మతల్లి

చింతకొమ్మదిన్నె : కొత్తపేట–బుగ్గలేటిపల్లి సరిహద్దుల్లోని గంగమ్మతల్లి ఆలయంలో ఆదివారం అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పట్టు వస్త్రాలతో అమ్మవారిని అలంకరించారు. కోర్కెలు తీరిన భక్తులు అమ్మవారికి ముద్దలను ఏర్పాటు చేసి ఆభరణాలను, పట్టు వస్త్రాలను కానుకలుగా సమర్పించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్ పార్వతమ్మగారి విశ్వనాథ్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహణ అధికారి సురేష్ కుమార్‌రెడ్డి ఏర్పాట్లు చేశారు. పోతురాజు వద్ద ముద్దలను ఏరాటు చేసి జంతుబళులు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలోని పచ్చనిచెట్ల మధ్య బంధుమిత్రులతో విందుభోజనాలను ఆరగించారు. ఆలయ సమీపంలోని ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పంట నమోదు చేయించుకోండి

పెద్దముడియం : మండలంలోని అన్ని గ్రామాల్లో సాగు చేసిన పంటలకు రైతులు పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి అరుణ ఓ ప్రకటనలో తెలిపారు. పంటలు సాగు చేసిన రైతులు 1బి, ఆధార్ కార్డు, ఫోన్ తీసుకెళ్లి గ్రామంలోని రైతు భరోసా సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేయించుకోవాలన్నారు.

నూర్‌బాషా సంఘం జిల్లా కార్యదర్శిగా రాయపాటి దస్తగిరి

పులివెందుల టౌన్ : నూర్‌బాషా సంఘం జిల్లా కార్యదర్శిగా రాయపాటి దస్తగిరిని నియమిస్తూ ఆదివారం స్థానిక నూర్‌బాషా దూదేకుల సంఘం కార్యాలయంలో ఆ సంఘ ఉమ్మడి రాష్ట్రాల నూర్‌బాషా సంఘ అధ్యక్షుడు ఓతూరు రసూల్‌సాహెబ్ నియామక పత్రాన్ని అందజేశారు. ముద్దనూరు మండలం కోనాపురం గ్రామ ఉప సర్పంచ్ రాయపాటి దస్తగిరికి సంఘ నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ దూదేకుల సమస్యల పరిష్కారం కోసం పోరాడతానన్నారు. కార్యక్రమంలో నూర్‌బాషా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కడప కార్పొరేషన్ : చింతకొమ్మదిన్నె మండలంలోని మూలవంక 132 కేవీ సబ్ స్టేషన్‌లో అత్యవసర మరమ్మతుల కారణంగా రిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రి, ఐటీ పార్కు, మూలవంక, చిలేకాంపల్లె, నాగిరెడ్డిపల్లె, క్రిష్టాపురం, తెలుగు గంగ ప్రాజెక్టు కాలనీల్లో సోమవారం ఉదయం 9 గంటల నుంచి ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని రూరల్ సబ్ డివిజన్ డీఈఈ క్రిష్ణదేవ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని కోరారు.

బహుముఖ ప్రతిభాశాలి డాక్టర్ ఎక్కిరాల వేదవ్యాస్

కడప కల్చరల్ : వృత్తిరీత్యా ఐఏఎస్ అధికారి అయినా పరిశోధన ప్రవృత్తిగా కలిగి తెలుగు, ఆంగ్లంలో వందకుపైగా రచనలు చేసిన డాక్టర్ ఎక్కిరాల వేదవ్యాస్ బహుముఖ ప్రతిభాశాలి అని సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఆదివారం డాక్టర్ ఎక్కిరాల వేదవ్యాస్ 90వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వేదవ్యాస్ చిత్రపటానికి పూలమాల అలంకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేదవ్యాస్ గొప్ప ఉపన్యాసకుడు, ఆధ్యాత్మిక పరిశోధకుడు, యోగా, ఆధ్యాత్మిక గురువు అని కొనియాడారు. బ్రౌన్ కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ భూతపురి గోపాలకృష్ణశాస్త్రి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అర్థంతోసహా భారతీయ ధర్మాన్ని విద్యాభ్యాసంలో భాగంగా నేర్చుకోవాలన్నారు. బ్రౌన్ కేంద్రం లైబ్రరీ అసిస్టెంట్ రమేష్‌రావు మాట్లాడుతూ భారతీయ రుషుల విజ్ఞానాన్ని సామాన్య జనం చెంతకు తీసుకు వెళ్లేందుకు వేదవ్యాస్ ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో బ్రౌన్ కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి, లైబ్రరీ అసిస్టెంట్ హరిభూషణరావు, జూనియర్ అసిస్టెంట్లు వెంకటరమణ, మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ వద్ద ఆందోళన

కడప వైఎస్సార్ సర్కిల్ : అర్హులైన పేదలకు సాగు భూమిని పంపిణీ చేయాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట సోమవారం నిర్వహించనున్న ఆందోళనను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్ర కోరారు. ఆయన మాట్లాడుతూ అధికారులు విలువైన దేవదాయ, వక్ఫ్, వాగు వంటి అసైన్‌మెంట్ భూములపై తప్పుడు పత్రాలను సృష్టించి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు.

సచివాలయాలు.. సత్వర సేవలకు నిలయాలు

కమలాపురం : గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తీసుకురావాలన్న ఆలోచనతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ప్రతి 2వేల జనాభాకు ఒక సచివాలయం ఏర్పాటు చేశారు. సచివాలయాల్లో 10–12 శాఖల అధికారులను నియమించారు. ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఇక ప్రజలకు ఏ అవసరం వచ్చినా వారి గ్రామాల్లోనే సేవలు పొందేలా వాటిని తీర్చిదిద్దారు. దీంతో సచివాలయాలకు దేశంలోనే మంచి పేరు ప్రతిష్టలు వచ్చాయి. సచివాలయాలు ప్రజలకు తక్షణం సత్వరం సేవలు అందించే నిలయాలుగా మారాయి.

సచివాలయంలో అందుతున్న సేవలు :
సచివాలయంలో ప్రభుత్వానికి సంబంధించిన వందల రకాల సేవలు అందుతున్నాయి. ముఖ్యంగా నవతర్నాలకు సంబంధించిన పింఛన్ పంపిణీ, అందరికి ఇళ్లు, చేదోడు, చేయూత, మ్యుటేషన్, ఇల్లు, భూముల రీసర్వే, జనన, మరణ ధృవీకరణ పత్రాలు, పీఎం కిసాన్ తదితర పథకాలను వలంటీర్ల ద్వారా నేరుగా లబ్ధిదారులకు అందిస్తున్నారు. గతంలో రేషన్‌కార్డు, ఇంటి స్థలాలు లాంటి ఏ



కమలాపురం 1వ వార్డు సచివాలయం

పథకం కావాలన్నా మండల కేంద్రాలకు కాళ్లరిగేలా తిరిగేవాళ్లమని, ఇప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మా గ్రామంలోనే అన్ని రకాల సేవలు పొందుతున్నామని ప్రజలు సచివాలయాల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జగనన్న సురక్షతో అన్ని రకాల సర్టిఫికెట్లు ఉచితం : అన్ని అర్హతలు ఉండి కూడా పథకాలు అందని వారిని గుర్తించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష.. అనే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టారు. ప్రతి సచివాలయం పరిధిలో వారం రోజుల పాటు ఇంటింటికి తిరిగి ప్రజలకు అవసరమైన క్యాస్ట్, ఇన్‌కం, మ్యారేజ్ సర్టిఫికెట్ తదితర 11 రకాల పత్రాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఎవరికి ఏ పథకం రావాలన్నా అన్ని రకాల సర్టిఫికెట్లు జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో అధికారులు వాటిని ప్రజలకు అందజేశారు.

కమలాపురం మండలంలో సచివాలయాల సంఖ్య 16	
కమలాపురం 1వ వార్డు సచివాలయం పరిధిలో నాలుగేళ్లలో ప్రజలు లబ్ధి పొందిన వివరాలు.	
అన్ని రకాల పథకాలు లబ్ధి పొందినవారు	5050
పొందిన లబ్ధి	రూ.14.05 కోట్లు
వైఎస్సార్ ఆసరా తీసుకున్న వారు	782
పొందిన లబ్ధి	రూ.1.52 కోట్లు
సచివాలయం పరిధిలో వివిధ రకాల పింఛన్లు పొందిన వారు	830
లబ్ధి	రూ.57.1 కోట్లు
అమ్మ ఒడి పొందిన వారు	584
లబ్ధి	రూ.2.07 కోట్లు
రైతు భరోసా పొందిన వారు	306
లబ్ధి	రూ.95.3 లక్షలు
సున్నా వడ్డీ లబ్ధిదారులు	1020
లబ్ధి	రూ.43.7లక్షలు
జగనన్న విద్యా దీవెన లబ్ధిదారులు	353
లబ్ధి	రూ.75.7 లక్షలు
జగనన్న వసతి దీవెన లబ్ధిదారులు	212
లబ్ధి	రూ.25.8 లక్షలు
నాన్ డీబీటీ లబ్ధి	రూ.22.89 కోట్లు

అన్ని పథకాలు వస్తున్నాయి



వైఎస్సార్ చేయూత పథకం మూడేళ్లుగా వస్తోంది. ఏటా రూ.18,750. అలాగే జగనన్న తోడు ఏటా రూ.10 వేలు వస్తోంది. నా మనవరాలికి అమ్మ ఒడి వస్తోంది. ప్రభుత్వం పథకాలు చాలా బాగున్నాయి. అదీ కాక ఇంటికే అన్ని సేవలు అందుతున్నాయి. గతంలో రేషన్ కార్డు కోసం మండల కార్యాలయానికి వెళ్లి నానా తిప్పలు పడే వాళ్లం. ఇలాంటి సీఎం మరిన్ని సార్లు రావాలి.

–మండ్ల పద్మావతి, తెలుగు వీధి, కమలాపురం.

తెల్లవారక ముందే పింఛన్ డబ్బులు అందుతున్నాయి



ఒకటో తారీకున తెల్లవారక ముందే వలంటీర్ రమణ ఇంటికి వచ్చి పింఛన్ డబ్బులు ఇస్తున్నాడు. గతంలో ఈ పరిస్థితి లేదు. 1వ తేదీ పంచాయతీ ఆఫీసుకు పోతే సాయంత్రం వరకు పడిగాపులు కాసే వాళ్లం. ఆరోజు రాక పోతే మరసటి రోజు పోయే వాళ్లం. అలాగే సున్నా వడ్డీ, తోడు, చేయూత పథకాలు వస్తున్నాయి. మా కష్టాలు చూసిన జగనన్న ఇంటికే పింఛన్ పంపిస్తున్నాడు.

–ఆవుల లక్షుమ్మ, 1వ సచివాలయం కమలాపురం.

నేడు ఎమ్మెల్యే రాక

చింతకొమ్మదిన్నె : కడప నగరం 45వ డివిజన్ పరిధిలోని ఊటుకూరు గ్రామంలో సోమవారం నిర్వహించే గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొంటారని 45 డివిజన్ ఇన్‌చార్జ్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సచివాలయ సిబ్బంది, మండల నాయకులు హాజరు కావాలని ఆయన కోరారు.

జగన్‌తోనే ప్రజా సంక్షేమం



ఎమ్మెల్యేను కలిసిన జిలాన్ బాషా

జమ్మలమడుగు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజా సంక్షేమంతోపాటు అన్ని రకాలుగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని షేక్ జిలాన్ బాషా తెలిపారు. మరోసారి ముఖ్యమంత్రి సీఎంగా జగన్ ఉండాలి అంటూ మార్కాపురం నుంచి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర ప్రారంభించిన జిలాన్‌బాషా ఆదివారం జమ్మలమడుగుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్‌మూలె సుధీర్‌రెడ్డి ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిలాన్‌ను సన్మానించి పాదయాత్ర ముగిసే వరకు తమ సహాయ సహకారాలుంటాయని తెలిపారు.

మణిపూర్ దోషులను శిక్షించాలి

ముద్దనూరు : మణిపూర్ రాష్ట్రంలో అశాంతికి కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని మండలంలోని క్రైస్తవ మత సంఘాలు డిమాండ్ చేశారు. ఆదివారం చర్చి పాస్టర్లు, క్రైస్తవ మత పెద్దలు, మహిళల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం 4 రోడ్ల కూడలిలో మానవహారం ప్రదర్శించి మాట్లాడారు. దాడులకు, అత్యాచారాలకు పాల్పడిన వారిని చట్టపరంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో చర్చి పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..
ఎర్రగుంట్ల : పట్టణం పరిధిలోని చర్చిల పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మణిపూర్ సంఘటనపై శాంతిర్యాలీ ఆదివారం నిర్వహించారు. ఈ ర్యాలీ ముద్దనూరు రోడ్డులోని మహాత్మనగర్ కాలనీ నుంచి ప్రారంభించి నాల్గు రోడ్ల కూడాలి వరకు కొనసాగి అక్కడ మానవహారంగా ఏర్పాడి నిరసన వ్యక్తం చేశారు. మణిపూర్ సంఘటన దోషులను కఠినంగా శిక్షించాలని అక్కడి బాధితులకు ప్రభుత్వం చేయూతను అందించాలన్నారు. కార్యక్రమంలో పట్టణంలోని చర్చిల పాస్టర్స్‌లు పాల్గొన్నారు.



నాలుగురోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడిన దృశ్యం

మున్సిపాలిటీ అభివృద్ధిపై స్వచ్ఛ సర్వేక్షణ్

పులివెందుల టౌన్ : మున్సిపాలిటీ అభివృద్ధిపై స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని ఆదివారం పట్టణంలో నిర్వహించారు. ఇందులో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పాల్గొని ప్రజల వద్ద సిటిజన్ ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులలో మెప్మా చేస్తున్న సర్వేని పరీక్షించి ప్రజలకు సర్వే గురించి అవగాహన కల్పించారు. స్వచ్ఛ సర్వేక్షణ్–2023 అవార్డ్స్‌లో భాగంగా పులివెందుల మొదటిస్థానం వచ్చేలా పులివెందుల ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జగనన్న కాలనీలో లబ్ధిదారులు రూ.35వేలు తొందరగా కట్టుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ద్వారా అందుతున్న పలు అభివృద్ధి పనుల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం 14వ తేదీ వరకు చేయాలని మెప్మా అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మెప్మా అధికారి ఎల్.గంగులయ్య, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ నాయుడు, నాగన్న, హరిత, ఆర్పీలు అందరూ పాల్గొన్నారు.



స్వచ్ఛ సర్వేక్షణ్ గురించి వివరిస్తున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తదితరులు

నగరాన్ని 'నీమ్' సిటీగా మారుద్దాం

కడప కల్చరల్ : కడప నగరాన్ని నీమ్ సిటీగా మార్చేందుకు ఆసక్తిగల వారు, పర్యావరణ మిత్రులు కలిసి రావాలని పర్యావరణ మిత్ర సమూహ సొసైటీ ప్రతినిధి ప్రసాద్‌రెడ్డి కోరారు. ఆదివారం స్థానిక రాజీవ్ పార్కులో ఆయన సొసైటీ ఇతర సభ్యులతో కలిసి సమావేశం నిర్వహించారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం ఎకో ఫ్రెండ్స్ గ్రూప్ సొసైటీని ఏర్పాటు చేశామన్నారు. ఫోన్ కొట్టు–మొక్క పట్టు పేరిట మొక్కలను అందజేసే కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా కనీసం 15 రోజుల్లో ఫోన్ ద్వారా తెలియజేస్తే వారు సూచించిన చిరునామాకు నేరుగా తమ ప్రతినిధి వెళ్లి వేప మొక్క లేదా ఇతర మొక్కను అందజేస్తారన్నారు. సభ్యులు భరత్‌కుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, సురేంద్ర, మహేశ్వర్ రెడ్డి, సజ్జాద్‌ఖాన్, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ట్యాలీ, కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

కడప కోటిరెడ్డిసర్కిల్ : ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ట్యాలీ, జీఎస్టీ, కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఫౌండేషన్ అడ్మిషన్స్ కో ఆర్డినేటర్ హరిప్రసాద్ తెలిపారు. టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ పాస్/ఫెయిల్ అయిన వారు ఈ శిక్షణకు అర్హులన్నారు. 35 రోజుల పాటు కొనసాగే శిక్షణా కాలంలో అభ్యర్థులు 18 నుంచి 26 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలన్నారు. శిక్షణా కాలంలో ఉచిత భోజన, వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు. శిక్షణలో భాగంగా స్పోకన్ ఇంగ్లీషు, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూస్కిల్స్, వర్క్‌ప్లేస్ ఎథిక్స్‌లో కూడా శిక్షణ ఇస్తామన్నారు. ఇతర వివరాలకు 90004 87423 నంబరులో సంప్రదించాలన్నారు.

శాకాహారం ఆరోగ్యకరం

కడప కల్చరల్ : శాకాహారం ఆరోగ్యానికి ఎంతో మంచిదని కడప పిరమిడ్ స్పిరుచ్యువల్ సొసైటీ ప్రతినిధులు అన్నారు. ఆదివారం సొసైటీ సభ్యులు కడప నగరంలో శాకాహార ర్యాలీ నిర్వహించారు. సొసైటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఊర్మిళాదేవి, సీనియర్ పిరమిడ్ మాస్టర్లు ఓబయ్య ఆధ్వర్యంలో ర్యాలీలో పాల్గొన్న వారు మాంసాహారం వద్దు–శాకాహారం ముద్దు అనే నినాదాలు చేస్తూ సాగారు. సొసైటీ సలహాదారులు జీవీఎస్ రెడ్డి, జీఆర్‌ఎస్ రెడ్డి, మాస్టర్లు రమణ, బాలాజీ, సంజీవి, మురళి, ప్రసాద్, ప్రభాకర్, షర్వాణి, జయలక్ష్మి, శ్యామల, కృష్ణవేణి తదితరులు ఇంటింటికి వెళ్లి శాకాహారం చేసే మేలు గురించిన కరపత్రాలు అందజేసి వివరించారు.

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

సింహాద్రిపురం : ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని వైఎస్సార్ సీపీ నాయకుడు బ్రహ్మానందరెడ్డి, ఏఓ సుబ్బయ్య తెలిపారు. నాభూమి నాదేశంలో భాగంగా చెట్లను నాటి వాతావరణ కాలుష్య నివారించి మానవుని మనుగడకు ముప్పు వాటిల్లకుండా ప్రతి ఒక్కరు మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం నా భూమి నాదేశంలో భాగంగా ఆదివారం గురిజాల. బిదినంచెర్ల, అంకాలమ్మ గూడూరు, కోరగుంటపల్లి, దిద్దెకుంట్ల తదితర గ్రామాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటి శిలాఫలకాలను ఆవిష్కరించారు. అలాగే వందన కార్యక్రమం నిర్వహించారు. లోమడ గ్రామానికి చెందిన రిటైర్డ్ సైనికులను సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ద్వారకనాథరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ భవాని, విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటి నీరు పోస్తున్న బ్రహ్మానందరెడ్డి

ముమ్మరంగా వరినాట్లు



వరినాట్లు వేస్తున్న కూలీలు



వరిమడిలో దమ్ము చేస్తున్న రైతు

పెద్దముడియం : మండలంలో కుందూ నదీ పరీవాహక గ్రామాలలో వరినాట్లు వేసే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. ఈ సంవత్సరం వడ్ల ధరలు కూడా భారీగా పెరగడంతో చాలా మంది రైతులు వరిసాగుపై ఆసక్తి చూపుతున్నారు. గత సంవత్సరం కేవలం 100 ఎకరాలలో పంట సాగు కాగా ఈ సంవత్సరం దాదాపు 1000 ఎకరాలకు పైగా వరి పంటను రైతులు సాగు చేస్తున్నారు.

జాతీయపతాకాన్ని ప్రదర్శించిన పర్యాటకులు

జమ్మలమడుగు రూరల్ : అజాదిక అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పర్యాటక ప్రాంతమైన గండికోటలో జాతీయపతాకాన్ని ఆశారేఖ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పర్యాటకులు, గ్రామస్తులు ప్రదర్శించారు. ఆదివారం మండలంలోని గండికోట ప్రాంతంలో జుమ్మా మసీద్ వద్ద గండికోట రాజుల విశిష్టత, వీరత్వం, వీర వనిత గోవిందమ్మ వారి ప్రాముఖ్యత గురించి వారు వివరించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ నాగవేణి తదితరులు పాల్గొన్నారు.



జాతీయపతాకాన్ని ప్రదర్శిస్తున్న పర్యాటకులు, స్థానికులు

నామినేషన్ సక్రమంగా వేసుకోలేని

టీడీపీ నాయకులు

వేంపల్లె : మండలంలోని ఇడుపులపాయ గ్రామ పంచాయతీకి సంబంధించి సర్పంచ్, వార్డు మెంబర్లకు రాష్ట్ర ఎన్నికల అధికారి నోటిఫికేషన్ జారిచేసినట్లు వైఎస్సార్ సీపీ యువనాయకులు కావలి కృష్ణతేజ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇడుపులపాయ గ్రామ పంచాయతీ సర్పంచ్ నామినేషన్ సక్రమంగా వేసుకోలేని టీడీపీ నాయకులు అవాకులు, చవాకులు చేస్తున్నారన్నారు. నామినేషన్‌కు ఐదురోజులు గడువున్నా కనీసం కుల ధృవీకరణ పత్రం, ఇంటి పన్ను, ఇతర పత్రాలు ఏవీ తీసుకోకుండా నామినేషన్ పత్రాన్ని తప్పుడు తడకగా వేయడం జరిగిందన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి సోమశేఖర్‌రెడ్డి నామినేషన్‌ను పరిశీలించి తిరస్కరించారు. టీడీపీ సర్పంచ్ అభ్యర్థిగా లక్ష్మణ నామినేషన్ దాఖలు చేయగా వాటికి సంబంధించి ఏఒక్క పత్రంకూడా సరిలేకపోవడంతో వాటిని తిరస్కరించారు. తప్పులు చేసి అంతా వైఎస్సార్ సీపీపై నిందలు వేయడం ఎంతవరకు సమంజసమన్నారు. 2001 నుంచి ఇంతవరకు ఒక్క సర్పంచ్, వార్డు మెంబరుగా కూడా గెలుచుకోలేని టీడీపీ ఇప్పుడు ఏదో చేస్తున్నట్లు వ్యవహరించడం సరికాదన్నారు. అంతేకాకుండా జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డిపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. 2013లో వైఎస్సార్ హయాంలో టీడీపీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి సతీమణి ఆరోగ్యానికి సంబంధించి సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చిన ఘనత వైఎస్ కుటుంబందే నన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు హరినాథ్, పుల్లయ్య, మోహన్, చాను, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

దేవుని కడప ఆలయ అధికారి అవార్డుకు ఎంపిక

కడప కల్చరల్ : తిరుమల తొలిగడపగా భావిస్తున్న దేవునికడప శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఇన్‌స్పెక్టర్‌గా సేవలు అందిస్తున్న ఈశ్వర్‌రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ అవార్డుకు ఎంపికయ్యారు. ఆదివారం టీటీడీ అధికారులు ఆయనకు ఈ మేరకు సమాచారం అందజేశారు. ఆగస్టు 15న టీటీడీ ఈఓ లేదా చైర్మన్ ఆయనకు ఈ అవార్డును అందజేయనున్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రీ మారెమ్మ మందిర ఆవిర్భావ ఉత్సవం

కడప కల్చరల్ : స్థానిక ఎర్రముక్కపల్లెలోని జగజ్జనని మారెమ్మ తల్లి మందిర 156వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కడప నగరంతోపాటు జిల్లా నలుమూలల నుంచి మారెమ్మ భక్తులు కార్యక్రమానికి హాజరయ్యారు. పలువురు పూజాద్రవ్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సంప్రదాయంగా అమ్మవారికి చల్లను ఊరేగింపుగా తెచ్చి సమర్పించి అర్చకుల ద్వారా దానినే తిరిగి ప్రసాదంగా స్వీకరించారు. గుంతకల్లుకు చెందిన సీఆర్‌పీ కానిస్టేబుల్ రామాపురం కన్నయ్య కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి త్రిశూలాన్ని సమర్పించారు. భువనేశ్వరీమాత ఉపాసకులు నాగేంద్రస్వామి, ఆదినిమ్మాయపల్లె శంకర్‌రెడ్డి, బుడ్డాయపల్లె బసిరెడ్డి, బాచుపల్లె జగన్‌మోహన్‌రెడ్డి, ఖాజీపేట ఈశ్వర్‌రెడ్డి, పుష్పగిరి ధర్మపరిరక్షణ సేన సభ్యులు సత్తి భాస్కర్, వరప్రసాద్, బాలకృష్ణ, బాలు, న్యాయవాదులు జీవీ చలపతి, శ్రీనివాసులు, సులోచన, పూర్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామాంజనేయరెడ్డి, రవీంద్ర, రవి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



మారెమ్మ తల్లి ఆలయంలో పూజలకు హాజరైన భక్తులు

విద్యార్థులు ఫుల్.. సీట్లు నిల్



దొమ్మరనంద్యాల గ్రామంలో ఉన్న బీసీ హాస్టల్



హాస్టల్‌లో భోజనానికి ముందు ప్రార్థన చేస్తున్న విద్యార్థులు

- సీట్లు దొరకక విద్యార్థుల ఇక్కట్లు
- ప్రభుత్వ పాఠశాలలకు అధిక శాతం మొగ్గు

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : మైలవరం మండలం దొమ్మరనంద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అడ్మిషన్ పొందడానికి వందల సంఖ్యలో విద్యార్థులు వస్తున్నారు. చుట్టు ప్రక్కల గ్రామాల వారే కాకుండా దూరప్రాంత విద్యార్థులు కూడా ఈ పాఠశాలకే మొగ్గు చూపుతున్నారు. ఆశతో వచ్చిన వారిని వెనక్కి పంపకుండా పాఠశాలలో ఎలాగోలా చేర్చుకుంటున్నా దానికి అనుబంధంగా ఉన్న బీసీ సంక్షేమ వసతి గృహంలో మాత్రం సీటు దొరకడం లేదు. దీంతో దూరప్రాంత విద్యార్థులు నిరాశతో వెనుతిరిగి వెళ్తున్నారు. ఇక్కడి హాస్టల్లో సీట్ల సంఖ్యను పెంచాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నారు.

నాలుగు అంకెల సంఖ్యకు చేరువలో..
17 తరగతి గదులున్న దొమ్మరనంద్యాల జడ్పీ హైస్కూల్లో ప్రస్తుతం 900 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 2023–2024 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్లు ఇంకా జరుగుతున్నాయి. మరో వారం రోజుల్లో ఈ సంఖ్య దాదాపు 1000 దాటే అవకాశం ఉందని ఉపాధ్యాయులు అంటున్నారు. జమ్మలమడుగు పట్టణం నుంచే కాకుండా 5 కిలో మీటర్ల దూరంలో ఉన్న గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థులు సైకిల్‌లో, ఆటోల్లో వస్తున్నారంటే ఈ పాఠశాలకు ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకో వచ్చు.

సీట్లు లేవు..



హాస్టల్లో ఇప్పటికే 167 మంది విద్యార్థులు ఉన్నారు. ఉన్న వారికి సౌకర్యాలు సరిపోయాయి. అయితే ఇంకా విద్యార్థుల నుంచి 70 దరఖాస్తులు వచ్చాయి. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశాం అధికారులు సీట్లు పెంచి వసతులు కల్పిస్తే విద్యార్థులను చేర్చుకుంటాం.

- వెంకటరెడ్డి,బీసీ హాస్టళ్ల వార్డన్, దొమ్మరనంద్యాల